W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
20-6-2025



# 12 మంది మావోయిస్టుల లొంగుబాటు

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

05



ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై అరణ్యాన్ని వీడి జనజీవన ప్రవంతిలో కలవడానికి మావోయిస్టులు మొగ్గు చూపుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.




06

# నిస్వార్థ శ్రామికుడు రాహుల్ గాంధీ

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో లోక్ సభ పక్షనేత ఏ ఐ సి సి అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ కి 55 వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు.




06

# అన్నదాత మోములో చిరునవ్వు..!

వానాకాలం వేళ ఖమ్మం రైతులకు పునాది ధృవంగా నిలిచిన రైతు భరోసా నిధులు, సాగుకు ఆర్థిక మద్దతుగా కొత్త ఆశలను నింపుతున్నాయి. అప్పుల బరువు, విత్తనాల ఖర్చు, ఎరువుల అవసరం మధ్య అల్లాడుతున్న రైతులకు ప్రభుత్వ భరోసా నిధులు వర్షపు మొదటి చినుకుల్లా ఆనందాన్ని, నమ్మకాన్ని అందించాయి. కోట్లాది రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమవు తుండటంతో వ్యవసాయ రంగం ఉత్సాహాన్నీ, ఉజ్వల భవిష్య త్తునీ చాటుతోంది. ఖమ్మం జిల్లాలో రైతులకు కలిగిన ఈ ఆర్థిక బలప్రదానం, రైతు సంక్షేమ పట్ల కొత్త పాలన చూపుతున్న అపార నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది.

## ఖమ్మం రైతులకు ఖాతాల్లో రూ.301 కోట్ల భరోసా!

- వానాకాలానికి ముందే ప్రభుత్వ వరం
- రైతు నడకకు నిధుల పునాది
- 3.5 లక్షల రైతులకు రూ.436 కోట్ల లక్ష్యం
- వేగంగా అమలవుతున్న రైతు భరోసా

ఖమ్మం, మహా

### రైతులకు ఇది నిజమైన భరోసా!

వానాకాలం పంటల కోసం ఎరువులు, విత్తనాలు, పనుల కోసం నగదు అవసరం ఉన్న వేళ... ఈ నిధుల విడుదల రైతుల కొరకు నింగిలో చంద్రుడిలా కనిపిస్తోంది. ఖమ్మం జిల్లా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ సమర్థంగా వ్యవహరిస్తూ రైతుల నావకి దారి చూపిస్తోందని రైతాంగం అభిప్రాయపడుతోంది.



07

# పేదల సంక్షేమం, అభివృద్ధి మా లక్ష్యం

## మంత్రి పొంగులేటి

పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.

# పల్లె దవాఖానతో మెరుగైన వైద్య సేవలు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**ఖమ్మం, మహా:** పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, పల్లె దవాఖానలో ఔషధ వివరాలను అడిగి తెలుసుకొని, పల్లె దవాఖానాలో బీపి చెక్ చేయించుకున్నారు. తనిఖీ సమయంలో ఏ.ఎన్.ఎం. సెలవులో ఉన్నారని ఆశాలు చెప్పగా, సెలవు విషయం డి.ఎం.హెచ్.ఓ. కు ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు టీకాలను సకాలంలో అందించాలని సూచించారు. దవాఖానాలో ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏదులాపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లల అటెండెన్స్, స్టాఫ్ వివరాలను అడిగి తెలుసుకొని పిల్లలకు అందించే గుడ్లు, బాలామృతం స్టాక్ వివరాలను పరిశీలించారు. కోడి గుడ్లు నాణ్యత పరిశీలించి స్టాక్ తీసుకోవాలని అన్నారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటి కప్పుడు మానిటరింగ్ చేయాలని అన్నారు. పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ సమయంలో ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, పల్లె దవాఖాన ఆశాలు సి.హెచ్. జానమ్మ, వి.కళావతి, అంగన్వాడీ టీచర్ ఎం. దుర్గమ్మ, ఆయా తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలి

ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులు మేళ్ళచెరువు వెంకమ్మ, గరిక రాధ లతో మాట్లాడి నిర్మాణ సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగంగా చేసుకుంటే ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని అన్నారు. బేస్మెంట్ వరకు పనులు పూర్తయితే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 4 విడతల్లో మొత్తం 5 లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తెలియజేయాలని అన్నారు.

## పర్యావరణ హితంగా మట్టి ఇటుకలు తయారు చేయండి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మహా):** "సండే బ్రిక్స్ చాలెంజ్" పేరుతో మన జిల్లా యంత్రాంగం వినూత్నంగా చేపడుతున్న ఈ కార్యక్రమం కొత్తగూడెం ప్రగతి మైదానంలో 22 వి తేదీ ఆదివారం నిర్వహించబడుతుందని, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 9:00 గంటల వరకు జరిగే ఈ ఓపెన్ ఛాలెంజ్ లో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనవచ్చని తెలిపారు. బెంగళూరులోని సి ఎస్ ఇ బి నిపుణులు సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ప్రగతిమైదానంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఇది కేవలం పోటీ మాత్రమే కాదని, కొద్దిసేపు మట్టితో పనిచేసే అనుభవం ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని, మార్పు పట్ల కొత్త దృష్టిని కలిగిస్తుందన్నారు. ఎక్కువ ఇటుకలు తయారు చేసిన వ్యక్తిని "బ్రిక్స్ ఛాంపియన్" గా గుర్తించి, తాను స్వయంగా టీ-షర్ట్ బహుమతి అందజేయడం జరుగుతుందని తెలిపారు. యువత, వాకర్లు, పౌరులు, విద్యార్థులు ఉదయం 7 గంటలలోపు హాజరై ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు.



## ఫుట్ పాత్ అక్రమణల తొలగింపు

**ఖమ్మం క్రైమ్, మహా:** నగరంలోని పలు కీలకమైన రహదారిలో ట్రాఫిక్ కు అంతరాయం, పాదచారులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను ట్రాఫిక్ పోలీసులు గురువారం తొలగించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. కమన్ బజార్, కస్బాబజార్, పాత బస్టాండు రోడ్డులో.. కిలోమీటర్ల మేర... ఫుట్ పాత్ ల మీద చిరు వ్యాపారాలు, వ్యాపార సముదాయాలు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, పండ్ల వ్యాపారాలు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండడంతో పాటు వాహనాలు పార్క్ చేస్తుండడంతో ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు ఇటీవల వ్యాపారులకు పలు సూచనలు చేశామని తెలిపారు. నగరంలో పెరుగుతున్న రద్దీ దృష్టిలో పెట్టుకొని ప్రతి రోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి .. ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా స్దానిక వ్యాపారులు ట్రాఫిక్ పోలీసులకు సహకారించాలని సూచించారు.




## బోనకల్లు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన అడిషనల్ డీసీపీ

**బోనకల్లు, మహా:** బోనకల్లు పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా%�	డ%ఆర్డర్ ప్రసాదరావు సందర్శించారు. గురువారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, ఫంక్షనల్ వర్టికల్స్, 5%ం% అమలు, జనరల్ డైరీ రికార్డులు, కేసుల్లో వున్న వాహనాలను పరిశీలించారు. రిసెప్షన్ , పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు తదితర అంశాలను పరిశీలించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.



## దివ్యాంగుల సహాయ ఉపకారణాల కొరకు 27 వరకు దరఖాస్తుల స్వీకరణ

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దివ్యాంగుల సహాయ ఉపకారణాల కొరకు, అర్హులైన వారి నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవడానికి ఈ నెల 27 వరకు గడువు పొడిగించినట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి జేఎం స్వర్ణలత లెనినా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు. రిట్రో ఫిట్టేడ్ మోటార్ వాహనాలు , బ్యాటరీ వీల్ చైర్లు మొబైల్ బిజినెస్ బ్యాటరీ వీల్ చైర్లు బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో హైబ్రిడ్ వీల్ చైర్ లాప్టాప్స్ టాప్స్ , 5%+% స్మార్ట్ ఫోన్ మరియు ట్రై సైకిల్ వీల్ చైర్లు వినికిడి యంత్రాలు కొరకు ఆన్లైన్ ద్వారా టిజిఒబిఎంఎంఎస్.సిజిజి.జిఒవి.ఇన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు, అర్హతను అనుసరించి సహాయ ఉపకరణాల కొరకు ఈనెల 27లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చేసుకున్న దరఖాస్తులను ఐడిఓసిలోని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందించవలసిందిగా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసారు. ఇతర వివరాల కోసం 63019 81960, 83310 06010 నెంబర్లను సంప్రదించాలని స్వర్ణలత లెనీనా తెలిపారు.



# అంకితభావంతో పనిచేయాలని పిలుపు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మహా):** జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి సిబ్బంది అద్భుతంగా సేవలను అందిస్తున్నారని రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డా అజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. మారుమూల ప్రాంతాలైన కూడా



అంకిత భావం తో పని చేసి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఈ రోజు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డా అజయ్ కుమార్ ఆసుపాత్రులలో అన్ని వార్డులను,ఓపి రూమ్స్, డయాలసిస్ వార్డ్, ఆపరేషన్ థియేటర్,ఫార్మసి స్టోర్ లను చూసి రోగులతో ఆసుపత్రిలో అందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు.యాభై పడకల ఆసుపత్రి అయినప్పటికీ వంద పడకల ఆసుపత్రి స్థాయి లో సేవలందిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్వంచ పట్టణం లో ఒక ఫంక్షన్ హాల్ లో జిల్లాలోని భద్రాచలం,చర్ల,అశ్వారావుపేట , బుర్గంపాడు , మణుగూరు,ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉత్తమ సేవలందించిన వైద్య సిబ్బంది కి ప్రశంస పత్రాలు అందించారు. ముందుగా చికిత్స పొంది ఆరోగ్యంగా ఉన్న వారీ నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సిబ్బంది మరింత బాధ్యతగా అంకిత భావం తో రోగులకు సేవ చేయాలని పిలుపిచ్చారు.జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ, వైద్య వృత్తి ఎంతో పవిత్ర మైనది అని ఆ వృత్తి లో వైద్య సిబ్బంది కు మాత్రమే ప్రాణాలు నిలబెట్టే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా సేవలు అందించాలన్నారు. జిల్లాలోని అన్ని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో సూపరింటెంట్లు,ఇతర వైద్య సిబ్బంది చాలా కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు,జిల్లాలోని వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్ లు,నర్సింగ్ ,పారామెడికల్ పాల్గొన్నారు.

# కారేపల్లి లో అశోక్ డిజిటల్ స్టూడియో ప్రారంభం

**కారేపల్లి, మహా:** మండల కేంద్రమైన కార్యాలయంలో నూతనంగా అశోక్ డిజిటల్ స్టూడియోను గురువారం ప్రారంభించారు. బస్టాండ్ సెంటర్ డిసిసిబి బ్యాంక్ పక్కన కారేపల్లి జర్నలిస్ట్ బోడ అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ స్టూడియోను



సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి,తహసీల్దార్ ఎస్. సంపత్ కుమార్, కారేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు, ఎస్సై బైరు గోపీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత తమ కాళ్లపై తాము నిలబడటం ఉపాధి ఎంచుకోవడం అభినందనీయమన్నారు. డిజిటల్ స్టూడియో రంగంలో వస్తున్న నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని అందరి అభిమానం చురగొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్టూడియో అధినేత అశోక్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు వాంకుడోత్ గోపాల్ నాయక్, హేమలత బాలాజీ, బీఆర్ఎస్ నాయకులు హన్మకొండ రమేష్, ప్రముఖ కవి గాయకుడు ఆదెర్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రెయిన్ పనులను పరిశీలించిన కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరంలోని వర్షపు నీటి సమస్యలను పరిష్కరించేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా, ఐటీ హబ్ నుండి అల్లిపురం రోడ్డుపై నిర్మాణం జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రెన్ పనులను నగరపాలక సంస్థ కమిషనర్



అభిషేక్ అగస్త్య శుక్రవారం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. పరిశీలన సందర్భంగా ఆయన పనుల పురోగతిని సమీక్షిస్తూ, నాణ్యతా ప్రమాణాలను పక్కాగా పాటించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో నగరంలో నీటి నిల్వలు, రహదారి ముంపు వంటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే డ్రెయిన్ పనులను పూర్తిచేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. నిర్మాణ ప్రాంతాల్లో ప్రజలకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్‌కు డ్రెయిన్ నిర్మాణానికి ఉపయోగిస్తున్న మెటీరియల్స్ నాణ్యత, రూపకల్పన వివరాలను తెలియజేశారు. డ్రెయిన్ నిర్మాణం పూర్తైన తర్వాత పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా, శుభ్రత కాపాడేలా ప్రణాళికను అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వర్షాకాలం ప్రారంభానికి ముందే అన్ని పనులు సమర్థవంతంగా పూర్తవాలని, అన్ని శాఖల మధ్య సమన్వయం పెంచుకుని వేగంగా పనిచేయాలని పేర్కొన్నారు.

# పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్‌పై అవగాహన అవసరం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మహా):** పంచాయతీ అభివృద్ధి సూచిక ( పి ఎ ఐ 2.0)లో పేర్కొన్న అంశాలపై గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , మండల పంచాయతీ అధికారులు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ అనేది కేవలం ఒక ర్యాంకింగ్ సూచిక కాదని, గ్రామీణ అభివృద్ధిని మలుపుతిప్పే ఒక ప్రణాళికాత్మక మార్గదర్శక పద్ధతి. ఈ సూచిక ద్వారా గ్రామ పంచాయతీల ప్రదర్శనను వివిధ పారామీటర్లలో అంచనా వేయవచ్చు. విద్య, ఆరోగ్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, పర్యావరణం, డిజిటల్ లావాదేవీలు, మహిళా భాగస్వామ్యం వంటి విభిన్న అంశాల్లో పంచాయతీల స్థితిగతులు అర్థమవుతాయి అని పేర్కొన్నారు.కాబట్టి అందరు అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు.అనంతరం కలెక్టర్ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పోస్టర్లను ఆవిష్కరించి అన్ని మండలాలకు ఈ సర్వే ను అన్ని పంచాయతీలు మరియు గ్రామాలలో విస్తీర్ణంగా ప్రచారం చేయాలని మరియు సిటిజన్ ఫీడ్బ్యాక్ మొబైల్ యాప్ ద్వారా ఇవ్వాలని కోరినారు. వరదల పట్ల అందరూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఆపద సమయంలో అవసరమైన టార్చ్ లైట్లు,



రోప్లు అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు మునగ సాగు, ఫామ్ పౌండ్స్ నిర్మాణం, అజోల్ల పెంపకం తదితరు వాటి పైన అవగాహన కల్పించాలని సూచించారు. ఈ శిక్షణలో గ్రామీణాభివృద్ధికి సంబంధించి తొమ్మిది ప్రధాన అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. పేదరికం లేని మరియు మెరుగైన జీవనోపాధి పంచాయతీ, ఆరోగ్యకరమైన పంచాయితీ, బాలల స్నేహపూర్వక పంచాయతీ, తగినంత నీరు ఉన్న పంచాయతి, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ,పంచాయతీలలో స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు,సామాజికంగా న్యాయం మరియు సామాజికంగా భద్రత కలిగిన పంచాయతీ, సుపరిపాలనతో పంచాయతీ, మహిళా అనుకూల పంచాయతీ లపై గ్రామ స్థాయిలో మొత్తం 147 సూచికలు (బైనరీ 65, న్యూమరిక్ 82)పై శిక్షణ శిక్షణ ద్వారా అధికారులకు పంచాయతీ అభివృద్ధి సూచిక అమలు విధానాలపై అవగాహన కల్పించారు. జాతీయ స్థాయిలో మన జిల్లా గ్రామాలు ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి , జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,విద్య శాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా అధికారులుఅన్ని మండలాల ఏం పి డి ఓ లు, ఎంపీఓలు, ఏపీవోలు మరియు ప్రతి మండలం నుంచి ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 7700.87 కోట్ల రూపాయల రుణ ప్రణాళిక

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మహా):** 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.7700.87 కోట్లు లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి అని కలెక్టర్ కోరారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో బ్యాంకర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ డీసీసీ, డీఎల్ఆర్సీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక రుణ ప్రణాళికను ఖరారు చేశారు. అలాగే గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జీపీవై రుణాలు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. 2024-25 ఆర్థిక



సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 5242.49 కోట్ల కు గాను 3960.63 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. వివిధ పథకాల్లో మంజూరైన రుణాల రికవరీపై శ్రద్ధ వహించాలని కోరారు. యువతకు ఉపాధి కల్పించే విషయంలో చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళికను రూ.7700.87 కోట్లతో కలెక్టర్ ఆవిషరించారు. వ్యవసాయ అవసరాల కోసం రూ.3838.00 కోట్లు ఎంఎస్ఎంఈ కింద రూ.847.80 కోట్లు, ఇతర రంగాలకు రూ.4,883.99 కోట్ల రుణాలుగా బ్యాంకర్లు అందజేయాలని కోరారు. రుణాల కోసం బ్యాంకులకు వచ్చే రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పంటల సాగుపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న రైతు వేదిక వద్ద బ్యాంకు వారు శిబిరాలు ఏర్పాటు చేసి రైతులకు రుణ సహాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య, పశుసంవర్ధక శాఖ డిడి వెంకటేశ్వర్లు మరియు అన్ని బ్యాంకుల మేనేజర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ పాఠశాల ప్రవేశాలకు పకడ్బందీగా పోటీలు

## సీఎంఓ, ఫిట్ ఇండియా జిల్లా నోడల్ అధికారి రాజశేఖర్



**నేలకొండపల్లి, జూన్ 19 మహా:** ప్రభుత్వ ప్రవేశపెట్టిన స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాల కోసం నిర్వహించే పోటీలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు సీఎంఓ, ఫిట్ ఇండియా జిల్లా నోడల్ అధికారి రాజశేఖర్ తెలిపారు నేలకొండపల్లి మండలంలోని సింగారెడ్డి పాలెం ,నేలకొండపల్లి లోని పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సింగారెడ్డి పాలెం పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు విద్యార్థులను కంప్యూటర్ గురించి అడిగి తెలుసుకున్నారు వారి సామర్థ్యాన్ని చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు అనంతరం వికలాంగులకు పునరావస కేంద్రంలో సందర్శించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని రాజేశ్వర పురం గ్రామంలో ఉన్న భవిత కేంద్రం ను, నేలకొండపల్లిలోని వికలాంగుల పునరావస కేంద్రంలో విలీనం చేసినట్లు ప్రకటించారు. జిల్లాలో వికాసం కేంద్రం గా పైలెట్ ప్రాజెక్టుగా నెలకొండపల్లిని ఎంపీక చేసినట్లు తెలిపారు. వారికి అవసరమైన ఫిజియోతెరపి ,వివిధ పరీక్షలు నిర్వహించి వారిలో చైతన్యం కల్పించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో నెల 21 వరకు మండల స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా స్థాయి లో స్పోర్ట్స్ పాఠశాల ప్రవేశాలకు సంబంధించిన పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల 22వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన పుస్తకాలు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు తెలిపారు తల్లిదండ్రులు ప్రైవేట్ మోజులో పడి ప్రభుత్వ పాఠశాలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. నెలకొండపల్లి ప్రకాశం కేంద్రంలో నెలకొన్న సమస్యలపై రాష్ట్ర అధికారులకు నివేదికను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి. చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేయడం కోసమే

# రైతు భరోసా



కూసుమంచి : గత మూడు నాలుగు రోజుల నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతూ వస్తున్నాయని, రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా ఇస్తామని మరో రెండు మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా నర్సింహుల గూడెం, పూరియా తండా, చింతల తండాలో బీటీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పోచారంలో అంతర్గత సీసీ రోడ్లకు, కూసుమంచిలో అంతర్గత సీసీ రోడ్లకు, బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కూసుమంచి మండల కేంద్రంలో మంజూరైన జూనియర్ ప్రభుత్వ కళాశాల స్థలాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.... ఇందిరమ్మ రాజ్యంలో గతపాలకుల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ. 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, సన్న వడ్లకు క్వింటాల్ రూ. 500 రూపాయల బోనస్, గడిచిన ఉగాది నుండి రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి క్రింద రూ. 10 వేల రూపాయలు అందిస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ. 12 వేల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులను చెల్లిస్తూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, అర్హులందరికీ దశల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మధిర -ఎర్రుపాలెం మండలాలకు మహర్దశ

## వైరా నదిపై రూ.600 కోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూరు

**మధిర,మహా:** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరంతర ప్రయత్నాల ఫలితంగా మధిర, ఎర్రుపాలెం మండలాలకు సాగునీటి విషయంలో శాశ్వత పరిష్కారం దొరికే మార్గం ఏర్పడింది. మధిర మండలం వంగవీడు గ్రామ సమీపంలో వైరా నదిపై రూ.600 కోట్ల వ్యయంతో అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రెండు మండలాల్లోని వందలాది ఎకరాల పంట భూములకు సాగునీరు అందించను న్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా వైరా నదిపై పెద్ద చెక్‌డ్యామ్ నిర్మించనున్నారు. అలాగే మూడు విభిన్న పంప్ హౌస్‌లను ఏర్పాటు చేయనున్నారు. వాటికి అవసరమైన విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేకంగా ఓ సబ్‌స్టేషన్‌ను వంగవీడు వద్ద నిర్మించనున్నారు. వంగవీడు నుంచి నాగవరపాడు%-%మర్లపాడు మధ్య సాగర కాలువకు, జమలాపురం కాలువకు, మైలవరం ప్రాంతంలోని నరసింహాపురం కాలువకు ఈ పంప్ హౌస్‌లు అనుసంధానం చేయనున్నాయి. ఇప్పటికే అన్ని అనుమతులు సమర్పితమై ప్రాజెక్ట్‌కు గ్రీన్‌సిగ్నల్ లభించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించనున్న ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత నాగార్జునసాగర్ జలాలు ఇక్కడికి తాకని పరిస్థితి నుండి బయటపడుతారు. తద్వారా మధిర, ఎర్రుపాలెం రైతులకు శాశ్వతంగా సాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది. ప్రాజెక్టుకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమానికి స్థలాన్ని పరిశీలించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆయిలూరి సత్యనారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు నిడమనూరు వంశీ, ఇరిగేషన్ డిఈ నాగబ్రహ్మం, జేఈ శాంతి, మాజీ ఎంపీటీసీ ఆయిలూరి జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు, ఓబుల లక్ష్మారెడ్డి, భుక్యా గోరియా, చెరుకూరి సురేష్, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.





# 12 మంది మావోయిస్టుల లొంగుబాటు

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 19 (మహా):** ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై అరణ్యాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవడానికి మావోయిస్టులు మొగ్గు చూపుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 12 మంది మావోయిస్టులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. ఇందులో తొమ్మిది మంది పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారు. వీరితోపాటు 12 ఆయుధాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు 81 మరియు 141 సీఆర్పిఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసి ప్రజల అభివృద్ధి సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై మావోయిజాన్ని



వీడీ జనజీవన స్రవంతిలో కలవడానికి మావోయిస్టులు మొగ్గు చూపెడుతున్నారని అన్నారు.ప్రస్తుతం సీపీఐ మావోయిస్టు సాయుధ దళాల సంచారం తెలంగాణ, చతిస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నదని సరిహద్దు గ్రామ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టు దళాలకు సహకరించకూడదని విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా 2025 జనవరి నుంచి నేటి వరకు వివిధ కేడర్లలో పని చేస్తున్న 294 మంది మావోయిస్టులు లొంగిపోవడం జరిగిందని అన్నారు. ఇకపైన ఎవరైనా లొంగిపోదలుచుకుంటే స్థానిక పోలీస్ స్టేషన్, లేదా బంధువుల ద్వారా గాని, నేరుగా అధికారుల ను సంప్రదించి జనజీవన స్రవంతిలో కలవాల్సిందిగా ఎస్పీ రోహిత్ రాజు కోరారు

# అతి అశలే... సైబర్ నేరగాళ్ల వారం



**వైరా, మహా:** మారుతున్న పరిణామాల దృశ్య ప్రజలను రకరకాల ఆఫర్లతో రకరకాల మాటలతో మోసపూరితమైన వ్యవహారాలు చేస్తూ గురుడి కొట్టిస్తున్నారు అలాంటి వారు చెప్పే మాటలు విని అత్యాశకు పోతే మనం మోసపోతాం.విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, మీకు బంపర్ ఆఫర్ వచ్చిందని 50% కడితే చాలు అని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్ర జల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారని, అని ఎస్సై రామారావు ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ రకరకాల స్కీములు పట్ల నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది తెలిపారు., , ప్రజలు సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్త పడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది అని తెలిపారు. మొబైల్ కు లేదా సోషల్ మీడియా ఫ్లాట్ పామ్ లో అనేక కంపెనీల పేర్లతో బ్లూ లింక్ ద్వారా ఫైల్ వస్తుందని దానిని ఇంస్టాల్ చేసుకున్నాక అప్లికేషన్ లో రిజిస్టర్ అయిన తరువాత ఒక వాట్సాప్ గ్రూపు కు యడ్ చేస్తారని,మీ తెలిపారు అదే సమయంలో మీ మొబైల్ కి ఓటీపీ నెంబర్లు వచ్చాయి ఆ నెంబర్లు చెప్పండి అని అడుగుతారు మరి కొంతమంది మీ ఏటీఎం కార్డు బ్లాక్ అయింది మీ అకౌంట్ రన్ కావట్లేదు మీ ఎకౌంటు రన్ చేయాలి ఒకసారి మీ వివరాలు చెప్పండి అని అడుగుతారు అప్పుడు ఆధార్ ఫోన్ నెంబర్లు అడుగుతారు అలా అడిగినప్పుడు ఎవరు చెప్పకండి అలా ఎప్పుడైతే మనం వార్డ్ నెంబరు ఆధార్ నెంబర్ ఓటిపిలు చెప్పాము మన అకౌంట్ లో డబ్బులు మాయమైపోతాయి అందుకే సైబర్ నేరాలు పట్ల ప్రజలు చాలా ప్రభుత్వంగా ఉండాలని ఆయన అన్నారు. రకరకాల యాప్ ల నుంచి లోన్లు ఇస్తామని మెసేజ్లు పంపుతారు అత్యాశకు పోయి లోన్లు తీసుకుని ఇబ్బందులు గురికాకండి లోన్లు మీరు కట్టలేని సమయంలో మీ ఫోటోలు మార్పింగ్ చేసి సోషల్ మీడియాలో పెట్టి మిమ్మల్ని బెదిరిస్తారు అందుకే ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలి.

# జీళ్ళచెరువులో బడిబాట ర్యాలీ




**కూసుమంచి, జూన్ 19, మహా:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరాలని కోరుతూ కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో గురువారం పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రచార ర్యాలీ నిర్వహించారు. జూన్ 6నుంచి బడిబాట కార్యక్రమం జరుగుతుండగా, ఆ కార్యక్రమంలో భాగంగా జీళ్ళచెరువు ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో జీళ్ళచెరువు గ్రామంలోని మెయిన్ రోడ్డు, మెయిన్ బజార్, ఎస్సీ కాలనీలో బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి రాజేష్, హెచ్ఎంలు శ్రీనివాస్, హరిలాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్, చిన్న స్కూల్ ప్రధానోపాధ్యాయులు తుమ్మా శ్రీనివాస్, హరిలాల్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు మనవి చేస్తున్నా.. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి.. మీ పిల్లల భవిష్యత్ కు పూర్తి హామి ఇస్తాం..అర్హత కల్గిన ఉపాధ్యాయులు.. నాణ్యమైన విద్యాబోధన..క్రమశిక్షణ.. క్రీడా స్ఫూర్తి.. అన్ని సౌకర్యాలు కల్గిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరు చేరాలని కోరారు. ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులతో విద్యాబోధన కల్గి ఉందని, మంచి ఫలితాలు వస్తున్నాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో అనేక రకాలుగా ప్రయోజనాలు ఉన్నాయని, నాణ్యమైన ఉచిత విద్యాబోధన ఉంటుందన్నారు.విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆలోచించాలని ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు.

# రేపటి నుంచే ప్రభుత్వ జూనియర్ కళాశాల పనులు ప్రారంభించండి

**కూసుమంచి, జూన్ 19, మహా:** కూసుమంచి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. గురువారం కూసుమంచి మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి మండల కేంద్రంలోని పాత హైస్కూల్ గ్రౌండ్ లో జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా, ఆ స్థలాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ అనుదీప్ పరిశీలించారు. ఎంఈవో రాయల వీరస్వామి, కళాశాల ప్రిన్సిపాల్ తో మంత్రి, కలెక్టర్ మాట్లాడారు. పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. శంకుస్థాపన సమయం ఉన్నప్పుడు పెట్టుకోవచ్చని, రేపటి నుంచే పనులు ప్రారంభించాలని, ఏం మాత్రం అలసత్యం చేయోద్దని అధికారులకు సూచించారు. ఇప్పటికే కళాశాలలో క్లాసులు ప్రారంభమైయ్యాయని, మరీ కొత్త భవనం ఎప్పుడు కడతారని అధికారులను మంత్రి ప్రశ్నించారు. జూనియర్ కళాశాలలో మరింత మంది విద్యార్థులు హాజరు కావాలని సూచించారు.



# మాజీ సర్పంచును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కారేపల్లి, మహా :** సింగరేణి మండల పరిధిలోని గేటు రేలకాలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ సక్రాం ను వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పరామర్శించారు మాజీ సర్పంచ్ సతీమణి సరోజ ఇటీవల మృతి చెందింది ఆమె సంస్మరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సరోజ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లకి అర్పించారు. మృతురాలి భర్త సక్రాంతో పాటు ఆమె కుమారులు కూతుర్లను పరామర్శించి ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల ,మాజీ జెడ్పిటిసిలు వాంకుడోత్ జగన్, ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షుడు ధరావత్ మంగీలాల్, డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, నాయకులు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత మోములో చిరునవ్వు..!

**ఖమ్మం, మహా:** వానాకాలం వేళ ఖమ్మం రైతులకు పునాది ధృవంగా నిలిచిన రైతు భరోసా నిధులు, సాగుకు ఆర్థిక మద్దతుగా కొత్త ఆశలను నింపుతున్నాయి. అప్పుల బరువు, విత్తనాల ఖర్చు, ఎరువుల అవసరం మధ్య అల్లాడుతున్న రైతులకు ప్రభుత్వ భరోసా నిధులు వర్షపు మొదటి చినుకుల్లా ఆనందాన్ని, నమ్మకాన్ని అందించాయి. కోట్లాది రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమవుతుండటంతో వ్యవసాయరంగం ఉత్సాహాన్నీ, ఉజ్వల భవిష్యత్తునీ చాటుతోంది. ఖమ్మం జిల్లాలో రైతులకు కలిగిన ఈ ఆర్థిక బలప్రదానం, రైతు సంక్షేమ పట్ల కొత్త పాలన చూపుతున్న అపార నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. భూమి మీద పనులు ప్రారంభించబోతున్న రైతులకు ఇది నిజమైన భరోసా... ఇది కేవలం నగదు జమ కాదు – ఇది నమ్మకాన్ని నాటే చర్య.

## లక్షల మందికి నేరుగా నిధుల జమ!

జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 3 లక్షల 6 వేల 920 మంది రైతులకు 301 కోట్ల 31 లక్షల 64 వేల 598 రూపాయలను రైతు భరోసా వానాకాలం–2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేశారు. నిధులు రైతు భరోసా క్రింద ఖాతాల్లో జమ అయినట్లు అధికార వర్గాలు స్పష్టం చేశాయి. ఇది రైతులకు ఎంతగానో ఉపశమనం కలిగించిందని, వానాకాల సాగుకు ఇది బలమైన ప్రేరణగా మారిందని పుల్లయ్య వ్యాఖ్యానించారు.

## పట్టాదారు పాస్ పుస్తకం పొందని వారికి సూచన

ఈసారి రైతు భరోసా డీబిటి పద్ధతిలో నేరుగా ఖాతాల్లోకి జమ అవుతోంది. అయితే 5 జూన్ 2025 నాటికి పట్టాదారు పాస్ పుస్తకం పొందని రైతులు, లేదా డీబిటి ఫెయిల్ అయిన వారు, తక్షణం తమ మండల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి ఖాతా వివరాలు నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి సూచించారు.

## రైతులకు ఇది నిజమైన భరోసా!

వానాకాలం పంటల కోసం ఎరువులు, విత్తనాలు, పనుల కోసం నగదు అవసరం ఉన్న వేళ... ఈ నిధుల విడుదల రైతుల కొరకు నింగిలో చంద్రుడిలా కనిపిస్తోంది. ఖమ్మం జిల్లా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ సమర్థంగా వ్యవహరిస్తూ రైతుల నావకి దారి చూపిస్తోందని రైతాంగం అభిప్రాయపడుతోంది.

## మిగతా రైతుల ఖాతాల్లోకి కూడా నిధులు

ఇంకా మిగిలిన 65 వేల మందికి పైగా రైతుల ఖాతాల్లో మరో రూ.186 కోట్లు పైగా నిధులు త్వరలో జమ చేసే ప్రణాళికపై అధికారులు పనిచేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఖమ్మం జిల్లాలో వానాకాలం రైతు భరోసా కార్యక్రమం 100% లక్ష్యాన్ని సాధిస్తుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## రైతుల హర్షాతిరేకం

విత్తనాలు కొనాలంటే చుట్టూ తిరిగే రోజులు పోయినట్టు రైతులు అభిప్రాయపడుతున్నారు. “ముందే ఖాతాలోకి డబ్బులు రావడంతో మనకి పని మొదలెట్టడానికే దారి సిద్ధమైంది. ఇది ఖచ్చితంగా ప్రభుత్వం పట్ల మనమందరం కలిగే నమ్మకాన్ని పెంచుతోంది,” అంటూ రైతు నేతలు పేర్కొంటున్నారు.



# నిస్వార్థ శ్రామికుడు రాహుల్ గాంధీ

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

## డిసిసిలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు




**ఖమ్మం సిటీ, మహా:** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో లోక్ సభ పక్షనేత ఏ ఐ సి సి అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ కి 55 వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.......

దేశం కోసం తన నానమ్మ ని పోగొట్టుకున్నాడని కానీ ఆ నానమ్మ నుండి వొచ్చిన మొండి పట్టుదలని పోగొట్టుకోలేదు అని అన్నారు.

దేశం కోసం అత్యున్నత పదవిని త్యాగం చేసిన అమ్మకి కొడుకుగా తమని ద్వేషించిన వాళ్ళని సైతం ప్రేమించాడాని కానీ తన ప్రజల మీద ప్రేమని మాత్రం ఎప్పుడూ వొదులుకోలేదు అని తెలిపారు.

మనుషులందర్నీ ఒకేలా ప్రేమించే మంచి మనసుని కొంతమంది ఎంత నిందించినా, ఎంత ద్వేషించినా చిరునవ్వుతో భరించాడు కానీ ప్రేమించటం మాత్రం మానుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా, ఐఎన్ టి యు సి, యూత్ కాంగ్రెస్,సేవాదళ్, మైనారిటీ, ఓబీసీ సెల్ అద్యక్షులు – దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, వేజండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్,మిక్కిలినేని నరేంద్ర,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్,చామకూరి వెంకటనారాయణ, మలీదు వేంకటేశ్వరరావు, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్,షేక్ అబ్బాస్ భేగ్, దేవత్ శంకర్ నాయక్, కన్నం ప్రసన్నకృష్ణ,నగర కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,సంపటం నరసింహారావు,షేక్ జానిమియా,యూసఫ్, జాకీర్ హుస్సేన్, నాళం సతీష్, బోడ శ్రావణ్, రజ్జీ, కాళంగి కనకరాజు, బీరెడ్డి రమేష్,కొలికపొంగు రమేష్ ,మహమూద్, బొమ్మ ఉదయ్, నూకారపు వేంకటేశ్వరరావు,గడ్డం వెంకటయ్య, షేక్ పాషా, జాని, జి వి వి ఎల్ నరసింహారావు,ముజాహిద్దీన్,నారపోగు సుదర్శన్, భూక్యా సురేష్ నాయక్, జగదీష్, పర్వత శ్రీనివాస్,హరినాథ్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, గంగిశెట్టి శ్రీనివాస్, బెజ్జం గంగాధర్, అల్లే సాయికిరణ్,దండా ప్రసాద్, బిక్షపతి రాథోడ్, కలిమెల భద్రం,ఫరీద్ ఖాద్రి,సక్రూ,ఊరుకొండ చంద్రిక,అన్నపూర్ణ, ప్రతిభారెడ్డి, లక్ష్మీ, సుగుణ,కిరణ్, రమాదేవి , అభిరామ్ , రమణ, సందీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరైన టిఆర్ఎస్ నాయకులు



**కారేపల్లి, మహా:** మండల పరిధిలోని గెట్ రెలకాయలపల్లి మాజీ సర్పంచ్ బాణోత్ సక్రాం భార్య బాణోత్ సరోజ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం సరోజ దశదిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలతో నివాళులర్పించిన టిఆర్ఎస్ నాయకులు ఈకార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వాంకుడో జగన్ నాయక్, ఉన్నం వీరేందర్, మాజీ సర్పంచులు భూక్య రమణ, భూక్య సక్రం,మాజీ ఎంపీటీసీ శంకర్, టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు భూక్య చందు నాయక్, టిఆర్ఎస్ యువ నాయకుడు ధరావత్ వికాస్ నాయక్, బానోత్ రాజేష్ నాయక్ పాల్గొన్నారు

## గురవయ్యకు అండగా ఉంటానని హామి ఇచ్చిన మంత్రి

**కూసుమంచి, జూన్ 19, మహా:** కూసుమంచి మండలం, పోచారం గ్రామంలోని ఇటీవలే గుండె ఆపరేషన్ చేయించుకొన్న కొండ గురవయ్యను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. కూసుమంచి మండలంలో పర్యటించిన మంత్రి పోచారంలోని గురవయ్య ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకొని కొంత ఆర్థిక సహాయం అందించి, తనకు అండగా ఉంటానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో రామసహాయం వెంకట్ రెడ్డి, పార్టీ నాయకులు హాజరైయ్యారు.

07
FOLLOW: @ANNTELUGU
20-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పేదల సంక్షేమం, అభివృద్ధి మా లక్ష్యం

## ప్రజా ప్రభుత్వ పాలనతో ప్రజలకు మేలు

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి
- రైతు భరోసా నిధులు మూడు, నాలుగు రోజుల్లో పూర్తి స్థాయిలో జమ
- పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి, కలెక్టర్ అనుదీప్





**ఖమ్మం, జూన్ -19, మహా:** పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నర్సింహులగూడెం గ్రామంలో నర్సింహులగూడెం నుండి గైగోల్లపల్లి వరకు 2 కోట్ల 51 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గ్రామంలో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు 60 లక్షలు, ఎత్తిపోతల పథకం మరమ్మత్తుల కోసం 60 లక్షలు మంజూరు చేశామని, ఇండ్లపై హై టెన్షన్ విద్యుత్ వైర్లు ఉండకుండా కార్యాచరణ ప్రారంభించామని అన్నారు. పుర్య తండా గ్రామంలో పుర్య తండా నుండి ఆర్ అండ్ బీ రోడ్డు వరకు 76 లక్షల రూపాయలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ తండాలో 21 సిమెంట్ రోడ్లను 45 లక్షల రూపాయలతో నిర్మించుకున్నామని అన్నారు. హైత్యతండలో జెడ్పీ రోడ్డు నుంచి హైత్యతండా వయా చింతల తండా వరకు కోటి 10 లక్షలతో బీటి రోడ్డు నిర్మాణ పనులకు, పోచారం గ్రామం ఎస్సీ ప్రాంతంలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పోచారం గ్రామంలో ఇందిరమ్మ ప్రభుత్వం 3 బీటి రోడ్లు 4 కోట్ల 89 లక్షలతో నిర్మిస్తున్నదని అన్నారు. కూసుమంచి గ్రామం ఎస్సీ ప్రాంతంలో 38 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, ఇదే గ్రామంలో కోటి 20 లక్షలతో ఇప్పటికే వివిధ అంతర్గత రోడ్లను నిర్మించామని మంత్రి తెలిపారు. కూసుమంచి నుంచి అనేక గ్రామాలకు లింక్ రోడ్లు ఇవ్వడం జరిగిందని, రావిచెట్టు తండా వరకు ఒక కోటి 65 లక్షలతో రోడ్డు నిర్మాణానికి, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా, 7.5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, 9 లక్షలతో త్రాగునీటి పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రజల దీవేనెలతో రాష్ట్రంలో సంవత్సరంన్నర క్రితం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, గత పాలకులు అమలు చేసిన మంచి పథకాలను కొనసాగిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు ఇచ్చే కార్యక్రమం గత 3 రోజుల క్రితం సీఎం చేతుల మీదుగా ప్రారంభించామని, రాబోయే మూడు, నాలుగు రోజులలో పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలలో రైతులకు 17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసిందని, సన్న వడ్లకు క్వింటాళ్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు నాలుగు విడతలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. అంతకుముందు మంత్రి, కూసుమంచి కి మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ స్థలాన్ని, జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ యుగంధర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# సికిల్ సెల్ వారసత్వంగా సంక్రమించే వ్యాధి



**కారేపల్లి, మహా:** సికిల్ సెల్ ఎనిమియా అనేది వారసత్వంగా వచ్చే రక్త రుగ్మత అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి అన్నారు. సికిల్ సెల్ దినోత్సవం సందర్భంగా కారేపల్లి మండలం గోవింద్ తండాలో సికిల్ సెల్ వ్యాధి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో మాట్లాడుతూ సికిల్ సెల్ అసాధారణ ఎర్ర రక్త కణాలు, రక్తహీనతకు దారితీసే జన్యుపరమైన మార్పుల వల్ల సంభవిస్తుందన్నారు. అలసట, ఇన్ఫెక్షన్లు, కణజాల నష్టం లక్షణాలు గా ఉంటాయన్నారు. ఈ వ్యాధి ని ముందస్తుగా గుర్తించడం, కొత్త చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రొవైడర్ అలోజెనిక్ స్టెమ్ సెల్ మార్పిడి, రక్త మార్పిడి, ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి యాంటీబయాటిక్స్, నిర్దిష్ట లక్షణాలను తగ్గించే మందులు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సికిల్ సెల్ టెస్టులను నిర్వహించారు. గోవింద్ తండా లో గిరిజనుల స్థితిగతులను మెరుగుపరచుటకు కేంద్ర ప్రభుత్వ ధర్తీ అభిజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకంను అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర, ,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ధర్తి పథకం కింద సింగరేణి మండలంలో 8 గ్రామాలు ఎంపిక చేయడం జరిగిందని ఎంపీడివో జీ. సురేందర్ తెలిపారు. ఈపథకంలో నమోదు ఈనెల 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పథకం లో గిరిజనతండాలలో కావలసిన కనీస సదుపాయాలు, ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భవ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, విద్యుత్ సౌకర్యం ఉందా లేదా అందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు ఉన్నాయా లేవా గ్యాస్ వంటి తదితర అంశాలను సర్వే ద్వారా తెలుసుకొని అట్టి సర్వేను కేంద్ర ప్రభుత్వం లకు పంపించడం జరుగుతుందన్నారు. జిల్లా ఎన్వీబీడీసీపీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వెంకరమణ, మండల వైద్యధికారి బీ. సురేష్, ఎంపీడీవో జి సురేందర్, ఏసీఎం రాములు, హెల్త్ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఫిట్‌నెస్ లేని వాహనాలు రోడ్లపైకి వస్తే సీజ్ చేయాలి




**ఖమ్మం సిటీ, మహా:** విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నేటికీ రొండు వారలు కావస్తున్న స్కూలు బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా నే రోడ్లపైకి ఖమ్మం జిల్లా కేంద్రం లోని విద్యాసంస్థల యజమాన్యాలు ఇప్పటికీ దరఖాస్తు లు చేయకుండానే ఫిట్నెస్ లేని బస్సుల ను రోడ్లపై తిప్పుతున్న రవాణాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వొంగూరి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫిట్నెస్ లేని బస్సు లను సిజ్ చేయాలనీ కోరుతూ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ కార్యాలయం నందు ధర్నా అనంతరం ఆర్ టి ఓ అధికారి వెంకటరమణ గారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ. మోటార్ వాహనాల చట్టం ప్రకారం వాహనాలను నడిపే డ్రైవర్ల వయసు 60 ఏళ్లలోపు ఉండాలిని. డ్రైవర్ భారీ వాహనాల లైసెన్స్ తో పాటు విద్యార్థులు బస్సు ఎక్కే, దిగే సమయంలో వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకునేందుకు సహాయకుడుని నియమించాలి అలాగే బస్సులో ప్రథమ చికిత్స కిట్, అగ్నిమాపక పరికరాలు, సీట్ల మధ్య నిర్ణీతస్థాయిలో ఖాళీ, అత్యవసర మార్గాలు ఉండాలి. వాహనానికి సంబంధించి ఆర్‌సీ, పొల్యూషన్, ఇతరత్రా పత్రాలు తప్పనిసరి.

# రాహుల్ గాంధీ విజన్ ఉన్న నాయకుడు

- నిన్నటి త్యాగాలకు వారసుడు.. రేపటి తరానికి మార్గదర్శకులు
- దేశ ప్రజల తరపున ప్రశ్నించే ఏకైక గొంతుక
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచి మండల కేంద్రం, రాజీవ్ చౌక్‌లో రాహుల్ పుట్టినరోజు వేడుకలు!

**కూసుమంచి, జూన్ 19, మహా:** రాహుల్ గాంధీ మంచి విజన్ ఉన్న నాయకుడని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోని రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. చిన్నారితో కలిసి కేక్ కట్ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతు రాహుల్ గాంధీ మంచి విజన్ ఉన్న నాయకుడు. యువతకు ఆదర్శం, నిరంతరం దేశ ప్రజాసామ్యాల పై పోరాడుతూనే ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆశకిరణం, ధృవతార అని, ఈ దేశంలో అన్ని సామాజిక వర్గాలకు, సామాజిక న్యాయం



జరగాలని పోరాడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కూసుమంచి మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబంపై దాడి



**బోనకల్,మహా:** రాజకీయ అధికారం అంటే సేవకు మార్గం కావాలి కానీ భయానికి ఆయుధం కాదు. కానీ ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఘటన మాత్రం దీనికి విరుద్ధంగా ఉంది. రాజకీయ బలపెట్టి ప్రజలపై దౌర్జన్యాలకు పాల్పడడం, ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు సైతం నిష్క్రియంగా ఉండడం నిజంగా ప్రజాస్వామ్యానికి మచ్చ. వారం రోజుల క్రితం ఆటోలో ప్రయాణిస్తున్న ఓ సాధారణ రైతును ఇనుపరాడ్డుతో కొట్టి, ప్రాణాలకు తెగించిన ఘటన – ఇది రాజకీయాల పేరుతో భయపెట్టి పాలించాలన్న కుట్రగా స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో దాడులకు పాల్పడిన కాంగ్రెస్ నాయకుల నుంచి రక్షణ కోరుతూ గ్రామ మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు బోనకల్లు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించడంలో పరిస్థితి చాలా తీవ్రతరం ఉంది – ప్రజాస్వామ్యం ఇంకా బ్రతికే ఉందన్న నమ్మకం! బోనకల్లు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మడుపల్లి వెంకటేశ్వర్లు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పెద్దప్రోలు సైదులు, అతడి కుమారుడు కార్తీక్ కలిసి ఆటో అడ్డగించి వెంకటేశ్వర్లుపై ఇనుపరాడ్డుతో విచక్షణ లేకుండా దాడికి దిగారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర్లు అపస్మార స్థితిలోకి వెళ్లగా, గ్రామస్థుల జోక్యంతో ప్రాణాపాయం తప్పింది. ఈ దాడిని ప్రశ్నించిన వెంకటేశ్వర్ల తల్లి రాధమ్మపైనా అదే కుటుంబ సభ్యులు మరోసారి దాడికి దిగిన విషయం అత్యంత దుర్మార్గమైనదిగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఈనెల 26న చలో హైదరాబాద్

**సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి**

**విజయవంతం కోరుతూ కరపత్రం విడుదల**



**కొత్తగూడెం మహా, జూన్ 19:** రాజ్యాంగం ఇచ్చిన ఫలాలు గిరిజనులకు దరి చేరకుండా నేటికీ ఆర్థికంగా సామాజిక సాంఘిక సమానత్వం రాకపోవడం వివక్షతను అనుభవిస్తూ అర్ధాకులతో హత్యాచారాలతో ఏజెన్సీలో అనారోగ్య సమస్యలతో దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమటూ ప్రాణాలు అరిచేత పెట్టుకుని జీవితం కొనసాగిస్తున్న గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం చుంచుపల్లి మండల అధ్యక్షులు భూక్య రాంబాబు, జిల్లా కార్యదర్శి భూక్య బాబు నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం కొత్తగూడెం కేంద్రంలోని గ్రంథాలయ ప్రాంగణంలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ 500 జనాభా ఉన్న తండాలను గూడాలను ప్రత్యేక పంచాయతీలుగా సాధించుకోవడానికి దీర్ఘకాల పోరాటాలు చేయవలసి వచ్చిందని అటవీ హక్కు చట్టం ద్వారా పోడు భూములపై సంపూర్ణ హక్కులు సాధించేందుకు సంఘటితంగా పోరాడే సమయం ఆసన్నమైందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కు ఆర్టికల్ 46 ద్వారా విద్య ఆర్థికపరమైన విషయాలలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. గిరిజలకు రావలసిన హక్కులు సంక్షేమ పలాలను సాధించుకునేందుకు సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవనాయక్ నాయకత్వంలో జరగనున్న సేవలాల్ సేన రాష్ట్ర మహాసభను వేలాదిగా గిరిజనులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నేడు పాలన కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని నామినేటెడ్ పదవుల్లో సముచితమైన స్థానం కల్పించాలని , గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రస్తుతం గా ఉన్న జీవో నెంబర్ 33 ద్వారా అమలవుతున్న 10 శాతాన్ని కాపాడాలని శ్రీ సంతు సేవలల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని పలు డిమాండ్లను చేశారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ నాయకులు బానోతు హుస్సేన్ నాయక్ కో కన్వీనర్ మాలోజి శివ నాయక్ జిల్లా అధ్యక్షులు జర్పుల లచ్చు నాయక్ జిల్లా కార్యదర్శి, బట్టు హుస్సేన్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు, భూక్య సేవియా నాయక్ పాల్గొన్నారు.

# అధైర్యపడోద్దు.. ఇండ్లు ఇస్తాం

**కూసుమంచి, జూన్ 19, మహా:** ఇండ్లు రాలేదని ఎవరు అధైర్యపడోద్దు.. అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం. ఇప్పుడు ఒకటో విడత ఇచ్చాం.. అతి కొద్ది రోజుల్లోనే రెండవ విడత ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామి ఇచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ తో కలిసి కూసుమంచి మండలం లో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నర్సింహులగూడెం, పూర్యతండాలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పటికే మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇచ్చామని, కొంత మందికి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో అర్హులైన జాబితాను ఇప్పటికే తీసుకోవడం జరిగిందన్నారు. అతి కొద్ది రోజుల్లోనే రెండవ విడత ఇండ్లను ఇస్తామని హామి ఇచ్చారు. 400చ.అడుగులకు పైనా, 600చ.అడుగుల లోపల ఇంటిని నిర్మాణం చేసుకోవాలని, అంతకంటే ఎక్కువ గాని, తక్కువ గానీ నిర్మాణం చేయోద్దన్నారు. ఆ విధంగా ఇండ్లను నిర్మాణం చేసిన ప్రతి లబ్ధిదారుడికి మూడు



విడుదలగా డబ్బులను విడుదల చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సోమవారం ఇంటి నిర్మాణం చేసిన వారికి విడతల వారిగా డబ్బులు ఇస్తామన్నారు. ప్రజలు ఎవరు తమకి ఇల్లు రాలేదని పడాల్సిన అవసరం లేదని, కచ్చితంగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇచ్చిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను ఎవరు నమ్మొద్దని ప్రజలను కోరారు.